**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.13-03-2018.**

## <u>ఆత్మ హత్య యత్నం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో 2014వ సంవత్సరంలో **క్రైం.నెం.189/2014 సెక్షన్ 306 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, రాధానగర్‌కు చెందిన రెడ్డిచెర్ల వెంకటేశ్వర రావు(41)కు ఈ రోజు అనగా ది.13.03.2018న మహిళా సెషన్స్ జడ్జి గారు నిందితునకు 10 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాధానగర్‌లో నివాసం వుంటున్న అలుగుల శ్యామల అలియాస్ రెడ్డిచెర్ల శ్యామలకు వివాహమై ఇద్దరు మగ పిల్లలు సంతానం తన భర్త 8 సం॥ క్రితం చనిపోగా నిందితుడు అయిన వెంకటేశ్వర రావు శ్యామలతో పరిచయం ఏర్పరచుకుని ఆమెతో సహజీవనం సాగిస్తున్నాడు. వెంకటేశ్వర రావుకు ముందు వివాహం అయ్యి భార్య పిల్లలు ఉండికూడా శ్యామలతో సహజీవనం సాగిస్తూ కొంతకాలం బాగానే చూచుకుని తరువాతనుండి త్రాగివచ్చి తిట్టడం కొట్టడం చేసి శ్యామలను అనుమానించేవాడు. ఈ క్రమంలో నిందితుడు శ్యామలను కొట్టడం వలన తలకు గాయం అవ్వగా శ్యామల బరించలేక రాజమెండ్రి తన తల్లి ఇంటికి పిల్లలను తీసుకుని వెళ్ళిపోయినది. ఒక నెలతరువాత నిందితుడు రాజమెండ్రి వెళ్ళి శ్యామలను బ్రతిమలాడి తప్పుఅయినది అని బ్రతిమలాడి మరలా ఇంటికి తీసుకు రావడం జరిగింది. తీసుకు వచ్చిన నెలరోజుల తరువాత మరలా శ్యాలకు అక్రమసంబంధం కట్టి కొట్టి నీఅంతు చూస్తానని ది.31.03.2014వ తేది మధ్యాహ్నం సుమారు 12.00గంటల సయయంలో శ్యామలతో గొడవపడి కొట్టిగా మనస్తాపం చెంది చనిపోవాలనే వుద్దేశ్యంతో వంటిమీద కిరసనాయిల్ పోసుకుని ఏడుస్తుండగా తన కుమారుడైన రూప్‌కుమార్ తన తల్లిని సముదాయించి బట్టలు మార్చుకోమని అంటూ వుండగా మరలా మధ్యాహ్నం 2 గంటల సమయంలో వచ్చి దుర్భాషలు ఆడి చస్తే చావవే అన్నందున శ్యామల వంటగదులోకి వెళ్ళి గ్యాస్ స్టౌవ్‌తో అంటించుకున్నది. అంతట 108 సమాచారం ఇచ్చి విజయవాడ విజేతా హాస్పటల్‌లో జాయిన్ చేసి చికిత్స చేయగా అంతట మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో చేర్చగా చికిత్స పొందుతు ది.01.04.2014వ తేది ఉదయం 07.00 గంటలకు శ్యామల మృతి చెందడం జరిగింది. అంతట తన కుమారుడు రూప్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జయచంద్రగారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన రాధానగర్‌కు చెందిన రెడ్డిచెర్ల వెంకటేశ్వర రావు(41)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.13.03.2018న నిందితునకు 10 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---